వైభవంగా సీతారాముల కల్యాణం


పటేల్‌నగర్‌లో జరిగిన సీతారాముల కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

సీతారాంబాగ్‌లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

తలంబ్రాలు తీసుకువెళ్తున్న అంబర్‌పేట దేవస్థాన సమితి ప్రతినిధులు

నాంపల్లి గూడ్స్ షెడ్ వద్ద కల్యాణోత్సవం దృశ్యం

కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

అంబర్‌పేట/ గోల్నాక, ఏప్రిల్ 6 : అంబర్ పేటలో శ్రీరామనవమి వేడుకలు కన్నుల పండువగా నిర్వహించారు.అంబర్‌పేట పటేల్‌నగర్ ప్రసన్నాంజ నేయ స్వా మి ఆలయం, గోల్నాక రామలింగేశ్వర స్వామి ఆలయంతో పాటు పలు హనుమాన్, రామా లయాలు సుందరంగా తీర్చిదిద్దారు. ఆదివారం మ ధ్యాహ్నం భాజాభజంత్రీలు, వేదమంత్రోచ్చారణల మధ్య సీతారాముల కల్యాణం నిర్వహించారు. ఎమ్మె ల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్లు విజయ్ కుమా ర్‌గౌడ్, దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ తదితరులు సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్నారు.

అందరూ శ్రీరాముడు చూపిన మార్గంలో నడవాలి..

అబిడ్స్ : అందరూ భగవంతుడు శ్రీ రాముడు చూ పిన మార్గంలో నడవాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ అన్నారు. శ్రీరామనవమిని పురస్క రించుకొని భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సీతారాంబాగ్ ఆలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్స వంలో గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు.

నల్లకుంట ఓల్డ్ రామాయలంలో కుటుంబ సమేతంగా శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ఎ మ్మెల్యే వెంకటేశ్

మెహిదీపట్న/ కార్వాన్ : లంగర్ హౌస్ సంగం రామాలయంలో సీతారాముల కల్యాణాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. బీఆర్ఎస్ కార్వాన్ ఇన్ చార్జి ఠాకుర్ జీవన్ సింగ్ హాజరయ్యారు.

కాచిగూడ : కాచిగూడ తుల్జా భవన్‌లోని శ్రీరా మ మందిరంలో ఆదివారం సీతారాముల కల్యా ణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వివిధ పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

అబిడ్స్ : ధూల్‌పేట్‌లో శ్రీ సీతారాముల పల్లకి సేవను ప్రారంభించేందుకు విచ్చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను గజమాలతో సన్మానిస్తున్న గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఎం. ఆనంద్‌కుమార్‌గౌడ్

ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవితకు కిరీటాన్ని బహూకరిస్తున్న బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయ కురాలు ప్రియా గుప్తా

డీడీ కాలనీలో నిర్వహిం చిన శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంక టేశ్, కార్పొరేటర్ బి. పద్మావెంకటరెడ్డి

మలికార్జుననగర్‌లో భక్తులకు పానకం పంపిణీ చేస్తున్న అంబర్‌పేట ఇన్‌స్పెక్టర్ డి. అశోక్

రత్నానగర్‌లో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్

సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న తుల్జా భవన్ ఈవో అంజనారెడ్డి, భక్తులు

సంగం రామాలయంలో జరిగిన కల్యాణోత్సవంలో పాల్గొన్న బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఠాకూర్ జీవన్‌సింగ్

సూర్యభగవాన్ దేవాలయంలో బీఆర్ఎస్ నాయకులు నాగేందర్ బాబ్జి, సూర్య ప్రకాశ్‌సింగ్, బబ్లూసింగ్ తదితరులు

గోల్కొండ లో జరిగిన సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న సాయిబాబాచారి, శ్రీకాంత్‌చారి తదితరులు

హీరానగర్‌లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ ఎం. స్వామి యాదవ్,వెంకటేశ్‌గౌడ్


సత్యనారాయణనగర్‌లో నిర్వహించిన కల్యాణోత్సవంలో పాల్గొన్న దేవర వంశీ, విజయ్ సింగ్ తదితరులు

సీనియర్ నాయకులు ఆల పురుషోత్తం రావు నివాసంలో జరిగిన శ్రీరామనవమి వేడుకలలో పాల్గొన్న ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్

శ్రీరామ నవమి శోభాయాత్రలో శ్రీరామనవమి ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి గోవిందరాజ్, మాజీ కార్పొరేటర్ పరమేశ్వరి

కల్యాణోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర కురుమ యువత అధ్యక్షుడు తూముకుంట అరుణ్‌కుమార్, లహరి

ఉస్మాన్‌గంజ్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేందర్ గుప్తా, చైర్మన్ యాదయ్య యాదవ్, వైస్ చైర్మన్ రాధాకృష్ణ

ఆసిఫ్‌నగర్ దాయిబాగ్ హనుమాన్ బాలాజీ ఆలయంలో శ్రీ సీతారాముల కల్యాణ దృశ్యం

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను గజమాలతో సన్మానిస్తున్న ఆనంద్‌కుమార్‌గౌడ్ తదితరులు

మహేశ్‌నగర్ కాలనీలో జరిగిన కల్యాణోత్సవానికి విగ్రహాలను తీసుకు వెళ్తున్న ప్రదీప్, ప్రశాంత్

దారుస్సలాంలో జరిగిన ఊరేగింపులో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు సురేశ్ ముదిరాజ్, బి. రమేశ్‌గుప్తా

నేటి నుంచి రవీంద్రభారతిలో అంతర్జాతీయ బాలల నాటకోత్సవాలు

రవీంద్రభారతి,ఏప్రిల్ 6 : నాటక రంగంలో బాల బాలికల ప్రతిభను పెంపొందించేందుకు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో ప్రముఖ నటనా శిక్షణ సంస్థ నిశుంబితా స్కూల్ ఆఫ్ డ్రామా ఈ నెల 7 నుంచి 9వ వరకు హైదరాబా ద్‌లోని రవీంద్రభారతి మెయిన్‌హాల్‌లో నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.నిశుంబితా స్కూల్ ఆఫ్ డ్రామా హైద రాబాద్‌లో మొట్టమొదటి సారిగా నిర్వహిస్తున్నామని, ఈ వేడు కలకు ముఖ్య అతిథులుగా హీరోయిన్ ఫరియాఅబ్దుల్లా, వర్మ, వెంకటేశ్‌గౌడ్, రచయిత ఆకేళ్ల శివప్రసాద్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కోల్‌కోతా, భోపాల్, కేరళ ప్రాంతాల నుంచే కాకుండా నేపాల్, జపాన్ తదితర దేశాల్లోని కళాకారులు, నాటక బృందాలు విచ్చేసి థియేటర్, స్టోరీ టెల్లిం గ్, నాటక ప్రదర్శనలతో చిన్నారులను అలరించే అద్భుతమైన వేదికను అందించేందుకు సిద్ధమయ్యారు. మరిన్ని వివరాల కోసం 9849256440,9971268729 సంప్రదించాలి.

14న సూట్లు, బూట్లర్యాలీ

రవీంద్రభారతి,ఏప్రిల్ 6: అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఏప్రిల్ 14న బషీర్‌బాగ్‌లోని బాబూజగ్జీవ న్‌రామ్ విగ్రహం నుంచి ట్యాంక్ బండ్‌లోనిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వరకు సూట్లు, బూట్లు, బ్లూషర్ట్స్ జైభీమ్ ర్యాలీని నిర్వహిస్తున్నామని పూర్వ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డా. పిడమర్తి రవి అన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ ర్యాలీలో పాల్గొనాలని అన్నారు.

అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్‌గా మల్లేషం

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సూట్లు, బూట్లు బూషర్ట్స్ బైభీమ్ ర్యాలీ చైర్మన్‌గా మీసాల మల్లేషంను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. కన్వీనర్లుగా గజ్జల్లి మల్లికార్జున్, డాక్టర్ బొమ్మెర స్టాలిన్, బోరెల్లి సురేశ్, రింగు రాంబాబు, నక్క మహేశ్, ఎర్రమల్ల మొగులయ్య, మారపాక సాయిలు, వర లక్ష్మి, వీరమణి, చిరుమర్తి రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు.ఈ ర్యాలీకి రాష్ట్ర కోఆర్డినేటర్‌గా అంబేద్కర్ సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు రాములును ఎన్నుకున్నారు.

భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారు


ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

కాచిగూడ, ఏప్రిల్ 6: ప్రధాని నరేంద్ర మోదీ భారతదేశాన్ని అన్ని రం గాలలో అభివృద్ధి చేస్తు న్నారని కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి రాష్ట్ర, సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీ పక్ రెడ్డి, మాజీ అధ్య క్షుడు డాక్టర్ గౌతమ్ రావు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, కార్యకర్తలతో కలిసి ఆదివారం బరకత్‌పురాలోని కార్యాల యంలో పార్టీ జెం డాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శృతి, ఆనంద్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, కార్పొరేటర్ ఉమాయాదవ్, శ్యాంసుందర్‌గౌడ్, సందీప్ సాయి, అనంతలక్ష్మి, కన్నెరమేశ్‌యాదవ్, కీర్తి రెడ్డి, వనం రమేశ్, సూర్య ప్రకాశ్‌సింగ్, రవీం దర్, హరి, తదితరులు పాల్గొన్నారు.

హిందూతక్త్ దక్షిణ భారత అధ్యక్షుడిగా సంతోష్‌శర్మ

కె.సంతోష్ శర్మకు నియామక పత్రం అందజేస్తున్న హిందూతక్త్ దేశ అధ్యక్షుడు రవీందర్

మెహిదీపట్నం, ఏప్రిల్ 6 : అంతర్జాతీయ స్థాయిలో సనాతన ధర్మ పరిరక్షణ నిమిత్తము పనిచేస్తున్నటువంటి ఏకైక సంస్థ సాక్షాత్తుగా ఆదిశంకరులే సనాతన ధర్మ పరిరక్షణ కొరకు స్థాపించినటువంటి శ్రీ హిందూ తక్త్ అనే సంస్థ దక్షిణ భారతదేశంలో తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ నగరంలో కె.సంతోశ్ శర్మని దక్షిణ భారత రాష్ట్ర హిందూ అధ్యక్షు లుగా నియమించారు. ఈ మేరకు ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా మా సబ్ ట్యాంక్ శ్రీరామ్ నగర్ కాలనీలో ఉన్న సీతారాముల ఆలయంలో నియామక ప త్రాన్ని అందిం చారు. ఉపాధ్యక్షులుగా కోటి శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా దర్గా ఆనంద్ రావు నియమితు లయ్యారు. అంతేకాకుండా దక్షిణ భారత ప్ర ధాన సలహాదారుగా జస్టిస్ జెన్మంచి సాంబ శివరావు, లీగల్ సెల్ సలహాదారుగా జి. లక్ష్మీనరసింహమూర్తి, మేనేజ్ మెంట్ కమిటీ సభ్యులుగా శ్రీనివాసమూర్తి, మురళీధర్, సీహెచ్ మహేశ్, సౌత్ ఇండి యా మీడియా అడ్వైజర్ కమిటీ సభ్యులుగా శ్రీకాంత్ చారిని నియమించారు. ఈ కమిటీ అతి త్వరలోనే రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయిల్లో పర్య టించి సనాతన ధర్మ పరిరక్షణకై కృషి చేస్తుం దని సంతోష్ శర్మ తెలిపారు. ప్రమాణ స్వీకా రానికి హిందూ తక్త్ దేశ అధ్యక్షులు రవీందర్, సతీష్లు విచ్చేసి సంతోష్‌శర్మకు నియామక పత్రం అందజేశారు.

వడ్డెరబస్తీలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబోలు నర్సింహారెడ్డి తదితరులు

గోల్నాకలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్

ఇండ్ల ఎదుటే మురుగు నీరు

బతుకమ్మకుంటలో ఇండ్ల ఎదుట పారుతున్న మురుగునీరు

- అవస్థలు పడుతున్న స్థానికులు
- పట్టించుకోని అధికారులు

అంబర్‌పేట, ఏప్రిల్ 6: బాగ్‌అంబర్‌పేట డివిజన్ బతు కమ్మకుంటలో మూడు రోజులుగా ఇండ్ల ముందు మురుగునీరు చేరడంతో బస్తీవాసులు శ్రీరామనవమి పండుగ చేసుకోలేని పరిస్థితి ఉత్పన్నమైంది. పండుగను పురస్కరించుకొని ఇండ్ల ముందు ముగ్గులు వేసుకోలేని దుస్థితి నెలకొంది. నాలుగు రోజుల కిందట కురిసిన వానకు బస్తీలో మొత్తం వరద చేరడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. రాత్రి వరకు వరద సాఫీ గా వెళ్లింది. వాన లేకున్నా మూడు రోజులుగా వరదనీటి నాలా, పైప్‌లైన్‌లో నుంచి మురుగునీరు బయటకు వస్తుంది. అది కూ డా వాన పడినప్పుడు వరద వచ్చి నట్లు వస్తున్నది. ప్రస్తుతం బతుకమ్మకుంట, సాయి కాంప్లెక్స్, శ్రీనివాస స్కూల్ లేన్ ప్రాంతాలలో ఈ పరి స్థితి ఉంది. బస్తీలో బయటకు వెళ్లలేకుండా వరద నిండి పోయింది. దీనికి తోడు దుర్వాసనను భరించలేకపోతు న్నారు. ఈ మురుగునీటిలో నుంచి నడవలేకపోతు న్నారు. దీనికంతటికి కారణం నాలాల్లో పేరుకుపోయిన పూడికతీతను చేపట్టకపోవడమేనని స్థానికులు అంటు న్నారు. అయినప్పటికీ పట్టించుకున్న నాథుడు లేడని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. డీడీకాలనీ తదితర ప్రాం తాల నుంచి వచ్చే వరద ఇక్కడ వచ్చి చేరుతుం దని, ఈ విషయమై జీహెచ్ఎంసీ అధికారులకు పలు మార్లు చెప్పిన పట్టించుకోవడం లేదన్నారు. ఫోన్ చేస్తే కూడా ఎత్తడం లేదని మండిపడ్డారు. ఎవరూ ఈ సమ స్యను పరిష్కరించడం లేదని దుర్వాసనకు ఇబ్బందులు పడుతున్నామని తెలిపా రు. చిన్నపిల్లలు బయటకు వెళ్ల లేని పరిస్థితి ఉందని ఆందోళన చెందుతున్నారు. ఇప్ప టికైనా జీహెచ్ఎంసీ అధికారులు సమస్యను పరిష్కరిం చాలని కోరుతున్నారు.

ముగిసిన వసంతోత్సవ వేడుకలు


ముగింపు వేడుకల్లో పాల్గొన్న సతీశ్‌కుమార్, పద్మ కల్యాణి

కాచిగూడ, ఏప్రిల్ 6: అంతరించిపోతున్న ప్రాచీన కళా రూపాలను కళ్లకు అద్దినట్లుగా ప్రదర్శించడం అభినందనీయ మని జాయి ఇంటర్నేషనల్ స్కూల్ వ్యవస్థాపకుడు సతీశ్ కుమార్ అన్నారు. ఉగాది పండుగను పురస్కరించుకొని సంచ లన స్కూల్ డ్యాన్స్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వ హించిన వసంతోత్సవ వేడుకల ముగింపులో సతీశ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ.. నేటి యువత పురాణాలు, భక్తి భజన లను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో పద్మ కల్యాణి, పద్మభూషణ్ గురు వు వెంపటి చిన్న సత్యం, మూర్తి, తదితరులు పాల్గొన్నారు

ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నాం

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ సమస్యలు పరి ష్కరిస్తున్నామని నాంపల్లి ఎమ్మెల్యే మజీద్ హుస్సేన్ అన్నారు. ఆదివారం ఆసిఫ్‌నగర్ ప్రాంతాల ప్రజలు ఎమ్మెల్యేను కలిసి నీటి సమస్యపై ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే జలమండలి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తా నని హామీఇచ్చారు. – మెహిదీపట్నం, ఏప్రిల్ 6